క్లుప్తంగా

ప్రణాళికలతో పాఠ్యాంశాలు బోధించాలి



మాట్లాడుతున్న డీఈవో మాధవి

ఓదెల: పాఠ్య ప్రణాళికలతో విద్యార్థులకు బోధన చేయాలని డీఈవో మాధవి పేర్కొన్నారు. బుధవారం ఓదెల హైస్కూల్‌లో నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సమావేశాలను సందర్శించి మాట్లాడారు. టీఎల్ఎంను వీలైనంత ఎక్కువగా ఉపయోగించాలని పిల్లల హాజరుశాతం పెంచాలన్నారు. ఎంఈవో ఆరెపల్లి రాజన్న, ఎంఎన్‌వో నరేంద్రచారి, కాంప్లెక్స్ హెచ్ఎం ఎం.సమ్మయ్య, బి.శోభారాణి, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థి ప్రతిభ



అభినందిస్తున్న కరస్పాండెంట్ సాయిలీలా

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని పవర్‌హౌస్ కాలనీలోని స్పెక్ట్రా హైస్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థి కే.వసంత్‌కుమార్ ఒకినవా మార్షల్ అకాడమీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో కరస్పాండెంట్ సాయిలీలా విద్యార్థి వసంత్‌కుమార్, కరాటే మాస్టర్ మొండయ్యను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్యామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనార్టీ రుణాల పంపిణీకి అభ్యర్థుల ఎంపిక



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంకుమేనేజర్

రామగుండం: అంతర్గాం మండలపరిషత్ పరిధిలో ఒక యూనిట్ మైనార్టీ రుణాల పంపిణీకి బుధవారం కార్యాలయంలో గ్రామీణ బ్యాంకు మేనేజర్ కిషోర్‌కుమార్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాగా ఒక యూనిట్‌కు 70మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా ఇంటర్వ్యూలకు 42 మంది హాజరయ్యారు. ఇదిలాఉండగా వేరే మండలాలకు 2–4 యూనిట్ల వరకు కేటాయించిన మైనార్టీ శాఖ అంతర్గాం మండలానికి మాత్రం ఒకే యూనిట్ కేటాయించడం సరికాదన్నారు. ఇంటర్వ్యూలకు హాజరైె అర్హతగల వారి పేర్లతో లక్కీ డ్రా తీసి ఎంపికచేయాలని కోరారు. కార్యక్రమంలో అంతర్గాం ఎంపీడీవో భూక్యా యాదగిరి, సూపరింటెండెంట్ మామిడాల కరుణాకర్, మైనార్టీ యువకులు ఎండీ.జాకీర్, బాబా, షరీఫ్, నహీమొద్దీన్, జలీల్ తదితరులున్నారు.

పూడికతీత పనులు ప్రారంభం



కాలువల్లో పూడిక తీస్తున్న ఉపాధి కూలీలు

రామగుండం: అంతర్గాం మండలంలో గ్రామాల వారీగా ఉపాధిహామీ పథకంలో భాగంగా పంట కాలువల్లో పూడికతీత పనులతో ఉపాధి కల్పిస్తున్నట్లు బుధవారం ప్రోగ్రాం ఆఫీసర్, ఎంపీడీవో భూక్యా యాదగిరి తెలిపారు. మండలంలోని 16 జీపీల పరిధిలో 50 కాలువలు జాతీయ ఉపాధిహామీ పనులు చేపట్టేందుకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గోలివాడ, బ్రాహ్మణపల్లి, పాట్యాల గ్రామాల్లో పూడిక పనులు కొనసాగుతుండగా 600మంది ఉపాధి కూలీలు హాజరయ్యారు. దశలవారీగా వర్షాకాలం సీజన్ ఆరంభం వరకు అన్ని కాలువల్లో పూడిక పనులు పూర్తిచేయిస్తామన్నారు.

థింకింగ్ డే వేడుకలు



పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని ఆలీవర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో బుధవారం వరల్డ్ థింకింగ్ డే సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వంటకాలు తయారుచేసి స్టాల్స్‌లో ప్రదర్శించారు. పిల్లల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రతియేడు పాఠశాలలో థింకింగ్‌డే వేడుకలు నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ జాఫర్‌బేగ్ తెలిపారు. ఉపాధ్యాయులు స్వామి, రాజు, మాధురి, వనజ, శ్రీదేవి, గీత పాల్గొన్నారు.

వందశాతం పన్ను వసూళ్లే లక్ష్యం



ఇంటిపన్ను వసూలు చేస్తున్న సిబ్బంది

- ఇంటి పన్ను వసూళ్లపై పంచాయతీ సిబ్బంది ప్రత్యేక దృష్టి.
- ఇప్పటివరకు 88.05శాతానికి పైగా పూర్తి
- మూడు గ్రామాల్లో 100 శాతం పూర్తి
- నాలుగు గ్రామాల్లో 90 నుంచి 98 శాతం వరకు వసూళ్లు

ఎలిగేడు: పల్లెలు అభివృద్ధి చెందాలంటే గ్రామస్తులే కీలకం. వారు చెల్లించే పన్నులతో గ్రామాలు సమగ్రాభివృద్ధి చెందుతాయి. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న 14వ, 15వ ఆర్థికసంఘం నిధులు, ఎస్ఎఫ్‌సీ నిధులతో పాటు గ్రామాల్లోని ఇంటి పన్నులతోపాటు వాణిజ్య సముదాయాలు చెల్లించే పన్నులు కీలకంగా మారతాయి. ప్రజలకు వసతులు కల్పించాలంటే ఇందుకు అవసరమైన నిధులను గ్రామాల్లో ప్రతిఏటా ఇంటిపన్నులు వసూలు చేయడం తప్పనిసరిగా భావిస్తున్నారు. ఇంటిపన్ను వందశాతం వసూలు చేయాలని పంచాయతీ సిబ్బంది నిర్ణయించారు. ఇప్పటికే మండలంలోని ఆయా గ్రామాల్లో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బందితో ఇంటింటికి వెళ్లి ఇంటిపన్ను వసూలు చేస్తున్నారు. ఇప్పటికే 88.05 శాతానికి పైగా పూర్తిచేశారు.

12 పంచాయతీల్లో ముమ్మరంగా వసూళ్లు...

ఎలిగేడు మండలంలోని 12 జీపీలుండగా గత ఆర్థికసంవత్సరం 100 శాతం ఇంటిపన్ను వసూలుచేశారు. 2022–2023 ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తుండగా గ్రామాల్లో ఇంటిపన్ను వసూలుపై కార్యదర్శులు, పంచాయతీ సిబ్బందితో ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇప్పటికే 88.05శాతానికిపైగా వసూలు చేశారు. సుల్తాన్‌పూర్, శివుపల్లి ర్యాకల్‌దేవుపల్లి గ్రామాల్లో 100శాతం వసూళ్లు పూర్తికాగా, నర్సాపూర్ 98.32, లోకపేట 97.15, లాలపల్లి 96.49, ముప్పిరితోట 90.19శాతం వసూళ్లు కాగా మండలంలో ఈ ఏడాది మొత్తం రూ.20,71,093 వసూళ్లు ఉండగా ఇప్పటికే రూ.17,40,731 వసూలయ్యాయి.మరో రూ.33,03,062 వసూలు కావాల్సి ఉంది. ఈ ఏడాది మండలంలోని అన్ని గ్రామాల్లో 100 శాతం పన్నువసూలుకు ప్రజాప్రతినిధుల సహకారంతో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి ఇంటి పన్ను వసూలుకు కృషిచేస్తున్నారు.

ఇంటిపన్ను చెల్లించి సహకరించాలి



గ్రామాల్లో పేరుకుపోయిన ఇంటి పన్ను బకాయిల వసూలుకు ప్రజలు సహకరించాలి. ఇప్పటికే మూడు గ్రామ పంచాయతీల్లో వందశాతం ఇంటిపన్ను వసూలు చేశాం. నాలుగు గ్రామాల్లో 90 నుంచి 98శాతం వరకు పూర్తయ్యాయి. ఈనెలాఖరు వరకు మిగిలిన పంచాయతీల్లోనూ స్పెషల్‌డ్రైవ్‌తో వందశాతం వసూలు చేస్తాం. ప్రజలు కట్టే డబ్బులతోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. ప్రజలు పన్నులు కట్టి అధికారులకు సహకరించాలి. పన్నులు చెల్లిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుంది.

– అనిల్‌రెడ్డి, ఎలిగేడు.

‘కంటివెలుగు’ సద్వినియోగం చేసుకోవాలి



శిబిరాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ సబిహా తబసుం

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర క్వాలిటీ కంట్రోలర్ డాక్టర్ సబిహా తబసుం కోరారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణం ఆరోవార్డులో, మండలంలోని సుద్దాల గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వరప్రదీప్, సర్పంచ్ కాసర్ల అంజలి, డాక్టర్లు శ్రీజ, మధుకర్ రెడ్డి, హెచ్ఈఓ శ్రీనివాసరెడ్డి హెచ్ఎస్ వెంకట్‌రెడ్డి వైద్యసిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ఇంటి ముందుకే ‘కంటివెలుగు’

కాల్వశ్రీరాంపూర్: ప్రజల సౌకర్యార్థం ఇంటి ముందుకే ‘కంటివెలుగు’ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ అన్నారు. మండలంలోని పెద్దరాతుపల్లి, మంగపేట గ్రామాల్లో బుధవారం ఎంపీపీ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్‌రావు, ఎంపీవో గోవర్ధన్, వైద్యాధికారి మహేందర్, డాక్టర్ మమత, సర్పంచులు ఓరుగంటి కొమురయ్యగౌడ్, బుర్ర మంగగౌడ్, ఎంపీటీసీ కౌసల్య, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, జీపీ మల్టీపర్పస్ వర్కర్స్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ధర్మారం: మండలంలోని సాయంపేటలో కంటివెలుగు వైద్య శిబిరాన్ని ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ ప్రారంభించారు. కంటివెలుగు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచు సాయికుమార్, ఎంపీటీసీ జనగామ లక్ష్మి, వైద్యాధికారి అనుదీప్ సిబ్బంది పాల్గొన్నారు.

రామగిరి: ‘కంటివెలుగు’ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఆరెల్లి దేవక్క సూచించారు. మండలంలోని నాగేపల్లి జీపీ కార్యాలయంలో కంటివెలుగు క్యాంపును ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండవేన ఓదెలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీదేవి, ఎంపీవో కాటం భాస్కర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ క్రీడాకారిణికి అభినందన



రాధను సన్మానిస్తున్న ఎమ్మెల్యే చందర్

గోదావరిఖనిటౌన్: ఇటీవల హర్యానా రాష్ట్రం కురుక్షేత్రలో జరిగిన నాలుగో ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్–2023 పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కంటివాడ రాధను బుధవారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అభినందించి సన్మానించారు. అథ్లెటిక్స్ రన్నింగ్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం అభినందనీయన్నారు. సింగరేణి సంస్థ కార్మికులకే కాకుండా కార్మిక కుటుంబాలకు క్రీడలపరంగా ప్రోత్సాహం అందించాలన్నారు. అదేవిధంగా అస్సాంలో నిర్వహించే చాంపియన్‌షిప్ పోటీల్లో రాధ పాల్గొనేలా సింగరేణి సంస్థ ప్రోత్సాహం అందించాలని కోరారు. కార్యక్రమంలో కంటివాడ బుగ్గాజీ, అంబేడ్కర్ సంఘం నాయకుడు మైసరాజేశ్, బీఆర్ఎస్ నాయకులు అదర్సండే సమ్మారావు, దొమ్మేటి వాసు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణకేంద్రం సందర్శన



మాట్లాడుతున్న శ్రీదేవి

మంథని: మండలంలోని బిట్టుపల్లి శివారులోని రచ్చపల్లి పునరావాస కేంద్రంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సేవాసమితి అధ్యక్షురాలు శ్రీదేవి సందర్శించారు. భూ నిర్వాసితులకు సంస్థ ఎంతో రుణపడి ఉందన్నారు. శిక్షణలో నేర్చుకున్న మెలకుల ద్వారా కుటుంబానికి అండగా నిలవాలన్నారు. సర్పంచ్ కనవేన శ్రీనివాస్, డీవైపీఎం మారుతి, కో–ఆర్డినేటర్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

సీనియర్ పర్సనల్ అధికారి బదిలీ

రామగిరి: సింగరేణి సంస్థ ఆర్జీ3 సీనియర్ పర్సనల్ అధికారి డి.నాగేశ్వర్‌రావును కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలోని నియామకాల విభాగానికి బదిలీ చేస్తూ జీఎం పర్సనల్ ఉత్తర్వులు జారీచేశారు. జయశంకర్ భూపాలపల్లి కేటీకే 5ఇంక్లైయిన్‌లో సీనియర్ పీవోగా విధులు నిర్వహిస్తున్న ఎండీ. మథీన్ హుస్సేన్‌ను ఇక్కడికి బదిలీచేశారు.

ఆలయ వార్షికోత్సవం

రామగిరి: సెంటినరీకాలనీలోని శ్రీషిర్డీ సాయిబాబా ఆలయ 16వ వార్షికోత్సవం ఈనెల 24న నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ బుధవారం తెలిపింది. కార్యక్రమాలకు సమీప గ్రామాల భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఘనంగా బెడెన్‌పావెల్ జయంతి



ర్యాలీ ప్రారంభిస్తున్న ఎస్ఓటూ జీఎం



గాయత్రీలో స్కౌట్స్‌గైడ్స్ వ్యవస్థాపకుడి జయంతి

గోదావరిఖని: స్కౌట్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బెడెన్‌పావెల్ జయంతిని బుధవారం స్థానిక బెడెన్ పావెల్ పార్క్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఆర్జీ–1 ఎస్ఓటూ జీఎం రాంమోహన్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గండ్ర దామోదర్‌రావు, సీఎంఓఏఐ అధ్యక్షుడు పానుగోటి శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ సీహెచ్.లక్ష్మీనారాయణ, ఏరియా ఇంజినీర్ రామ్మూర్తి, సీనియర్ పీఓ బంగారు సారంగపాణి, స్కౌట్‌మాస్టర్స్ ఎం.గట్టుమల్లు, ఎ.దేవేందర్, సింగరేణి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వమత ప్రార్థనలు



సర్వమత ప్రార్థనలు చేస్తున్న జ్యోతి

గోదావరిఖనిటౌన్: స్కౌట్స్‌అండ్ గైడ్స్ ఉద్యమ నిర్మాత బెడెన్ పావెల్ జయంతిని స్థానిక అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం స్కౌట్స్‌అండ్ గైడ్స్ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ ఎస్.జ్యోతి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జొన్నల రవీందర్, డీవోసీ లక్ష్మీ, మాస్టర్స్ వెంకటలక్ష్మీ, రజనీ పాల్గొన్నారు.

గాయత్రిలో బెడెన్‌పావెల్ జయంతి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రీ విద్యానికేతన్‌లో బుధవారం స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బెడెన్‌పావెల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పావెల్ చిత్రపటానికి డీఈవో మాధవి పూలమాల వేసి నివాళులర్పించారు. స్కౌట్స్‌అండ్ గైడ్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం సేవాగుణాలను పెంపొదిస్తాయని డీఈవో మాధవి అన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ, ప్రిన్సిపాల్ విజయ్, రజియొద్దీన్, సెక్రటరీ జ్యోతి, రవీందర్, విజయ్‌కుమార్, నీల, సుందరి తదితరులున్నారు.

వైభవంగా శ్రీరావుల మల్లికార్జున స్వామి పట్నాలు



బోనాలతో ఆలయానికి వస్తున్న మహిళలు



ఆలయంలో పట్నాలు వేస్తున్న ఒగ్గుపూజారులు

జూలపల్లి: మండలకేంద్రంలోని శ్రీ రావుల మల్లికార్జుస్వామి నాగవెళ్లి పట్నం ఘనంగా నిర్వహించారు. యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కల్యాణోత్సవంలో భాగంగా బుధవారం స్వామివారి ఆలయంలో ఒగ్గుపూజారులు పట్నాలు వేయగా, మహిళలు బోనాలతో గ్రామంలో ఒగ్గుడోలు చప్పుళ్లతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం బోనాలను ఆలయంలో స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. శివసత్తులు పూనకాలతో అగ్నిగుండాలు నిర్వహించారు.యాదవ సంఘం నాయకులు దారవేని పోచాలు, కొమ్ము ఐలయ్య, మల్లెత్తుల మల్లేశం, కనుకయ్య, ఒగ్గు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక



అజయ్‌ని అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్

సుల్తానాబాద్: పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థి భైరం అజయ్ రాష్ట్రస్థాయి పరుగుపందెం పోటీలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ రవీందర్ తెలిపారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించగా 1500 మీటర్ల పరువుపందెంలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుజాత అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చందు వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ అధ్యాపకులు రజిత రామకృష్ణ పీఈటీ సంతోష్ పాల్గొన్నారు.

డబుల్‌బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జూలపల్లి: నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు, స్థలాలు ఇవ్వాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తహసీల్దారు జయశ్రీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. జూలపల్లి మండలంలోని గ్రామాల్లో ఒక్కటి డబుల్ బెడ్రూం ఇల్లు కట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైన నిరుపేదలకు ఇంటిస్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షల సాయం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కొరెపు సంపత్, ఫకీర్ మహ్మద్, లింగస్వామి,రవి, సాయి, రాజు, వంగల స్వామి, కొమ్ము రాజేశం, రమేశ్ ఉన్నారు.

పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దుదాం



స్ప్రేచేస్తున్న మున్సిపల్ సిబ్బంది

సుల్తానాబాద్: పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతగౌడ్ అన్నారు. బుధవారం ఆటోట్రాలీలో పలు కాలనీల్లో ఫాగింగ్ యంత్రంతో స్ప్రేచేయించారు. పారిశుద్య కార్మికులు ట్రాలీలో వస్తే వ్యర్థాలను వేయాలన్నారు. వ్యర్థాల ను బయట వేస్తుండడంతో దోమలు వృద్ధిచెంది రోగాలు వచ్చే అవకాశం ఉందని డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తిచెందకుండా పారిశుద్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.

అంతర్గత రోడ్ల నిర్మాణంతో సత్వర అభివృద్ధి



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ శంకర్

జూలపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు నిర్మిస్తున్నామని దీంతోపల్లెలు అభివృద్ధికి నోచుకుంటాయని మండల అధ్యక్షురాలు కూసుకుంట్ల రమాదేవి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కుర్మపల్లె ప్రభుత్వ పాఠశాల నుంచి బీరన్న గుడి వరకు రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే సీసీరోడ్డు పనులకు సర్పంచ్ నర్సింహయాదవ్‌తో కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొప్పుల మహేశ్, వార్డు సభ్యులు ఇలియాస్, పాలగాని సతీశ్, భరత్, మాజీ సర్పంచ్ మల్లేశం గ్రామస్తులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండలంలోని సిద్దిపల్లెలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు సర్పంచ్ తాటికొండ శంకర్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఉపసర్పంచ్ జాబు సతీశ్, వార్డుసభ్యులు మాటేటి కుమార్, కందుల రవి, నాయకులు కుందారపు సత్యం, నీలి రాజయ్య పాల్గొన్నారు.

గుడుంబా విక్రేతల బైండోవర్



రామగిరి: మండలంలోని బేగంపేటలో గుడుంబా తయారుచేస్తున్న ఇద్దరిపై బుధవారం కేసు నమోదు చేసి తహసీల్దార్ రాంమోహన్ ఎదుట బైండోవర్ చేసినట్లు మంథని ఎక్సైజ్ సీఐ గురువయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని అటవీప్రాంతంలో గుడుంబా తయారు చేస్తున్నారనే సమాచారంతో అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ అధికారి విజయ్ భాస్కర్‌రెడ్డి ఆదేశాలతో ఎక్సైజ్ సూపరింటెండెంట్ టూక్యానాయక్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ఇద్దరిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డీటీఎఫ్ సీఐ వినోద్‌రాథోడ్, ఎస్సై సాయిరాం సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ఉపయోగపడేలా కేంద్ర పథకాలు



మాట్లాడుతున్న రాంనాథ్

యైటింక్లయిన్‌కాలనీ: కేంద్ర ప్రభుత్వ పథకాలు పేదలకు ఉపయోగపడేలా ఉన్నాయని బీజేపీ జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ అన్నారు. బుధవారం రాత్రి రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 17వ డివిజన్ సంతోష్‌నగర్ ఏరియాలో ప్రజా గోస బీజేపీ భరోసా యాత్ర కార్నర్ సమావేశంలో మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పార్లమెంట్ ఇంచార్జి మల్లికార్జున్, వారది రామన్న, సీనియర్ నాయకులు మూకిరి రాజు, రాజేశ్, కుమార్ గౌడ్, రమణరెడ్డి, శివ, క్రాంతికుమార్, అనిల్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ సభ్యత్వ బీమా చెక్కు అందజేత



బీమా చెక్కు అందిస్తున్న నాయకులు

రామగిరి: మండలంలోని రాజాపూర్‌కు చెందిన కొక్కుల స్వామి టీఆర్ఎస్ కార్యకర్త ప్రమాదవశాత్తు మృతి చెందడంతో టీఆర్ఎస్ సభ్యత్వ బీమా చెక్కు రూ.2 లక్షలు మంజూరైంది. కాగా బుధవారం టీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబానికి మండల అధ్యక్షుడు శెంకేశి రవీందర్, సర్పంచ్ పాశం ఓదెలు ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ బీమా డబ్బులు రావడానికి కృషిచేసిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శెంకేసి రవీందర్, సర్పంచ్ పాశం ఓదెలు, ఉప సర్పంచ్ కలవెన సంపత్, నాయకులు సతీశ్, కలవేన రమేశ్, కాదాసి రమేశ్, పుల్లెల కిరణ్, ఉగ్గె కుమార్, కలవేన సది, పుల్లెల సురేశ్, కన్నూరి కైలాశ్, వేముల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శ్రావణ్

రామగిరి: విద్యార్థులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్ ఉంటుందని వైస్‌ఎంపీపీ శ్రీదేవి పేర్కొన్నారు. పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాలతో సెంటినరీకాలనీలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో మోటివేషనల్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆర్గనైజర్ శ్రవణ్ విద్యార్థులకు మోటివేషన్ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెండర్ ఈక్విటీ కో ఆర్డినేటర్ అనురాధ, ఎస్వో మంజుల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.